నేటి నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు

అల్వాల్: కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో నేటి నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మొత్కూరు సత్యనారాయణ శాస్త్రి ప్రకటించారు. ప్రతిరోజు 32 ఔషధీకృత ద్రవ్యాలతో స్వామి వారికి అభిషేకాలు, లక్ష్మీగణపతి, మహాలక్ష్మి మూలమంత్ర హవనంతో పాటు ఒక్కొక్కరోజు లక్ష్మీకుబేర, సుబ్రహ్మణ్యేశ్వర, సుదర్శన, నారసింహ, సరస్వతి, మేధాసూక్త, నవగ్రహ, ఆయుష్య, త్రిచఅరుణ, మహాసార, రుద్ర, మృత్యుంజయ, చండీ హోమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



ఆర్కేనగర్‌లో బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఆర్కేనగర్ రైల్వే ట్రాక్ సమీపంలో రూ.60 లక్షల వ్యయంతో జరుగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతారామయాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో వర్షం పడినప్పుడు పలు ప్రాంతాల్లో వరద ముంచెత్తుతుందని, వరద ముంపు నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



మాట్లాడుతున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లోని మసీద్ అల్మగిరిలో ఆయన మాట్లాడుతూ.. బోడుప్పల్‌లోని ముస్లి, మైనార్టీలకు శ్మశానవాటికకు ప్రహరీ, ఈద్గాహ్, కమ్యూనిటీహాల్, పాత శ్మశానవాటిక అభివృద్ధికి తోడ్పడతామన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, సయ్యద్ అస్గర్, ఇస్మాయిల్‌ఖాన్, ఎండీ ఇస్మాయిల్, అక్బర్, గౌస్, యాకుబ్, ఆసీఫ్, అలీ, అరిఫ్, సమీ, సయ్యద్, యూసఫ్, సయ్యద్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత



కుషాయిగూడ: నగరానికి చెందిన హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ సామాజిక కార్యకర్త సోనుసూద్ ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వరద బాధితులకు నిత్యావసరాల కిట్లను పంపిణీ చేసి చేయూతనందించారు. తెలుగు రాష్ట్రాల్లో వరదబాధితుల సమస్యను సోనుసూద్ దృష్టికి తీసుకెళ్లగా.. సానుకూలంగా స్పందించిన ఆయన తన ఫౌండేషన్ తరఫున 2500 నిత్యావసర సరుకులు, వస్తువుల కిట్లను అందజేశారు. ఆయన సమకూర్చిన కిట్లను న్యాయవాది సుంకర నరేష్ తెలుగు రాష్ట్రాల్లో వరద బాధిత ప్రాంతాలను సందర్శించి బాధితులకు కిట్లను పంపిణీ చేశారు. సామాజిక దృక్పథంతో సాయం అందించేందుకు ముందుకొచ్చిన సోనుసూద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రమేష్, హరీష్, శివ, నాగ శ్రీనివాస్, సిగ్గేంద్ర, లలిత్, రంజిత్, జగదీష్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయ నిధి శిబిరం



గౌతంనగర్: ఖమ్మంలో వరద బాధితుల సహాయార్థం మల్కాజిగిరికి చెందిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు శుక్రవారం దయానంద్‌నగర్‌లో వరద బాధితుల సహాయ నిధి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సహాయనిధి విషయాన్ని తెలపడంతో పలువురు బియ్యం, నూనె, నిత్యావసర సరుకులు సహాయనిధికి విరాళంగా అందజేశారు. అడ్మిన్ కుమ్మరి రాజు, మహ్మద్ రషీద్, రాజేష్, సాంబరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల విరాళం



సీలింగ్ ఫ్యాన్స్‌ను అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మల్లాపూర్: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మాజీ సైనికుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడాల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం వెస్లీ హైస్కూల్‌కు ఫ్యాన్లను అందజేశారు. ముఖ్య అతిథులుగా నాచారం లయన్స్ క్లబ్ ఎలైట్ అధ్యక్షుడు మామిడాల రాజారెడ్డి హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తరింపజేస్తామని వివరించారు. కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, విజయ్‌కుమార్, సింగ్, సాయి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న మేడ్చల్‌లో జాబ్‌మేళా

మేడ్చల్: మేడ్చల్‌లోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 9 తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ హనుమ నాయక్ తెలిపారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళాకు హాజరై తమకు కావాల్సిన ఉద్యోగాలకు అర్హులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఔత్సాహిక, అర్హత ఉన్న నిరుద్యోగులు మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పండుగకు సర్వం సిద్ధం



పువ్వులు, పత్రి, తుమ్మికూర అమ్ముతున్న రైతులు

ముస్తాబైన గణపతి మండపాలు ◆ జోరుగా పూలు, పండ్లను కొనుగోలు చేసిన ప్రజలు

ఉప్పల్/ మల్కాజిగిరి జోన్ పరిధిలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు గణపతి మండపాలు ముస్తాబయ్యాయి. ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద శుక్రవారం సాయంత్రం నుంచి దూల్‌పేట్ నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చిన విగ్రహాలను డీజే మ్యూజిక్ హోరెత్తిన సంగీతంతో యువకులు నృత్యాలు చేస్తూ.. మండపాలకు తీసుకొచ్చారు. పలు స్వచ్ఛంద సంస్థలు, బస్తీ సంఘాలు, స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు.



మల్లాపూర్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



సెయింట్ మార్టిన్ స్కూల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి‌కార్పొరేటర్ సునీత



నాచారంలో మట్టిగణపతులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతి



ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ బస్‌స్టాండ్ వీటీకమాన్ వద్ద పూలదండలు..



నాచారం డక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్లో..





ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్ ..



ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..



కళ్యాణ్‌పురిలో అసోసియేషన్ నాయకులు

పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. చెంగిచర్ల 3వ డివిజన్‌లో చార్విక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులకు మట్టిగణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలన్నారు. కెమికల్స్ వాడిన వాటిని పర్యావరణ హితం కోసం తిరస్కరించాలని సూచించారు. కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీ–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్, కొత్త విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 58 లక్షలతో అభివృద్ధి పనులు



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డితో కలిసి రూ.58 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు జీఆర్‌రెడ్డినగర్‌లో కమ్యూనిటీహాల్, జమ్మిగడ్డలోని పీహెచ్‌సీ ప్రహరీ, సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం కాంపౌండ్ వాల్ మరమ్మతులు చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నేతలు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాజ పరిరక్షణకు తమవంతు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న హర్షవర్ధన్

బోడుప్పల్: సమాజ పరిరక్షణకు తమవంతు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ బ్యూరో, ఐపీఎస్ ఆఫీసర్ హర్షవర్ధన్ అన్నారు. బోడుప్పల్‌లోని కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన 'ఇన్‌స్పైర్ ఇంపాక్ట్' అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఆశయసాధనకు అంకితభావం, పట్టుదలతో కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో కూడిన నిబద్ధత కలిగిన నడవడి కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సులభమైన పద్ధతిలో అందరికీ అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు రితేష్, ప్రిన్సిపాల్ కస్తూరిరెడ్డి, 9,10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

గౌతంనగర్: బీసీలకు రాజ్యాధికారం కోసం జెండాలు పక్కనబెట్టి పోరాటాలు చేయాలని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు కామల్ల ఐలన్న పిలుపునిచ్చారు. శుక్రవారం వాణీనగర్‌లో ఈనెల 12న జరిగే బీసీకులాల ఐక్యవేదిక ప్రథమ వార్షికోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు. బీసీకులాల ఐక్యవేదిక ప్రథమ వార్షికోత్సవసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఐక్యవేదిక కార్యదర్శి కాసర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, బత్తిని నర్సింహాగౌడ్, భాస్కర్, రామ్మోహన్, సుధాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులు శ్రీనివాస్, కృష్ణ, సత్తిబాబు, వీరరాజు తదితరులు పాల్గొన్నారు.



నువ్వు గింజపై గణనాథుడు

అల్వాల్: వినాయక నవరాత్రులను పురస్కరించుకుని అల్వాల్‌కు చెందిన సూక్ష్మ స్వర్ణకారుడు ప్రదీప్‌కుమార్ నువ్వుల గింజపై గణనాథున్ని రూపొందించి భక్తి భావాన్ని చాటారు. 3 ఎంఎం సైజ్ గల గణనాథుడిని రూపొందించడానికి గంట సమయం పట్టిందని, అల్వాల్ లక్ష్మీనగర్‌లో ప్రదర్శనకు ఉంచినట్లు ఆయన తెలిపారు.

